ఐఐఐటి మెడికల్ అధికారిగా డా బి.అరుణ బాలాజీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఐఐఐటి మెడికల్ అధికారిగా డా.బి.అరుణ బాలాజీ సోమవారం బాధ్యతలు నిర్వహించారు. ఎచ్చెర్ల ఐఐఐటి కళాశాలలో సుమారు 67శాతం మహిళా విద్యార్థినులు ఉన్నందున, విద్యార్థుల ఆరోగ్యపై ప్రత్యేక దృష్టి సారించే దిశగా వీరికి నియమించడం జరిగిందని ఆచార్య కె.సి.రెడ్డి, డైరెక్టర్ కొక్కిరాల వెంకట ధన బాలాజీ అన్నారు. పదవీ భాద్యతలు స్వీకరించి అనంతరం దా బి.అరుణ బాలాజీ మాట్లాడుతూ ఎం.డి, డిజిఒగా హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో విద్యను అభ్యశించడం జరిగిందని అనంతరం బి.హెచ్.వి.వి, బిహెచ్‌సిఎల్‌లో సూపరేంటెండెంట్ విధులు నిర్వహించడం జరిగిందన్నారు. విధుల్లో భాధ్యతలు స్వీకరించిన దా బి.అరుణ బాలాజీకి ఆచార్య కేసీ రెడ్డి, డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధన బాలాజీకి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో వెంట ఒఎస్టి సుధాకర్ బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరినాయుడు, డీన్ వెల్ఫేర్ రవి ఉన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డులు అందజేత

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని బొరివంక గ్రామం లో అర్హులైన లబ్ధిదారులకు డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డ్ లను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా జోనల్ ఇంచార్జ్,కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి,స్థానిక సర్పంచ్ బెందాళం శ్రీరామ్ ప్రసాద్ తో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గుండె,కిడ్నీ, న్యూరో లాంటి ఎంతపెద్ద జబ్బులకైనా చేతి నుంచి చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యం ఈ కార్డు ద్వారా అందుతుందని ఆమె అన్నారు.ఇప్పటికే ఆరోగ్యశ్రీ కింద అందించే చికిత్సల సంఖ్యను 1059 నుండి ఏకంగా మూడు రెట్లకు పైగా పెంచి 3257 కి చేర్చడమే కాకుండా వైద్య ఖర్చులు 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ కి వర్తింపజేసిన సీఎం జగన్ ఇక క్యాన్సర్ లాంటి ఖరీదైన జబ్బుల చికిత్సకు సైతం పరిమితి లేకుండా భరించేందుకు సిద్ధమయ్యారని పద్మావతి అన్నారు.ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలకు అత్యంత సులభంగా పొందేలా ఆధునిక ఫ్యూచర్లతో కొత్తగా కార్డులను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దుద్ది సతీష్, జయప్రకాష్, ఏఎన్ఎంలు, వాలంటీర్లు, గృహసారథులు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

నవ భారత నిర్మాత... అటల్ బిహారీ వాజ్‌పేయి

ఘన నివాళులర్పించిన బిజెపి అధ్యక్షులు

విశాలాంధ్ర-రణస్థలం : సువరిపాలన దినోత్సవం పురస్కరించుకొని ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండల కేంద్రంలో ఈ రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బీహారి వాజ్ పేయ్ జయంతి కార్యక్రమంలో విజయ నగరం జిల్లా బిజెపి అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వర రావు పాల్గొని వాజ్‌పేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితాంతం దేశాభివృద్ధి కోసం కృషి చేశారని ప్రధానమంత్రి హోదాలో ఆయన ఎన్నో సంస్కరణలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. ప్రధానిగా వాజ్‌పేయి తీసుకున్న పలు చారిత్రాత్మక నిర్ణయాలు దేశ చరిత్రలో చెరగని ముద్రవేశాయిని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నడుకుదిటి రజని, జిల్లా ఉపాధ్యక్షులు పీవి రత్నం, స్టేట్ ఎస్సీమోర్చా సెక్రటరీ దుక్క ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి మన్నె సురేష్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు టోంపల అప్పలరాజు, టీచర్స్ సెల్ కన్వీనర్ మన్నె కృష్ణానందం, ఎంపీటీసీ టోంపల సంజీవ్, ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ దన్నాన రాజేంద్ర, మండల ఉపాధ్యక్షులు మౌళి, జక్కంపూడి అప్పారావు, మండల సెక్రటరీ మీసాల కమల, కాయిత రమణ, వాళ్ళే రమణ, మహిళా మోర్చా మండలం అధ్యక్షులు గురాల కరుణ, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గురాల రఘునాథ్, మండల కార్యవర్గ సభ్యులు మీసాల గిరిబాబు, నడుకుదిటి చినబాబు, గోపిన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి

ఎంసి చైర్మన్ ప్రతినిధి రామిరెడ్డి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలనీ, కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి సుగ్గు రామిరెడ్డి అన్నారు. సోమవారం బోరుభద్ర లో వైకాపా నాయకులు ముద్దపు కృష్ణారావు, ముద్దపు రమణమూర్తి లను కలిసారు. అనంతరం, రామిరెడ్డి, మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు జీరు బాబూరావు లకు, ముద్దపు కృష్ణారావు గృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మండలంలో మెజారిటీ సాధించాలని, ఎవరికి ఏ అవసరం వచ్చిన మీకు నేను తోడుంటా అంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, లింగుడు సర్పంచ్ తయి నారాయణ, మత్యకార ప్రతినిధి సురాడ జోగరావు, అబ్బారెడ్డి, మండల ఆర్ ఎంపిల సంఘం అధ్యక్షులు అప్పారావు, పొందూరు చలపతి మండల యువత అధ్యక్షులు ముద్దపు ఆనందరావు వాలంటీర్స్ పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్యలో ఘనంగా న్యూటన్ జయంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగరంలోని ఎల్ ఐ సి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో న్యూటన్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్ న్యూటన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనచేసి ప్రాంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ మాట్లాడుతూ ప్రస్తుతం మనం రాకెట్ ప్రయోగాలు చేస్తున్నాం అన్నా, విమానాల్లో ప్రయానిస్తున్నాం అన్నా న్యూటన్ ముఖ్య కారణం అన్నారు. భౌతిక శాస్త్రంలో న్యూటన్ సరికొత్త అధ్యయనం సృష్టించారన్నారు. భౌతిక శాస్త్ర విభాగాదిపతి హనుమంతు మాధవి మాట్లాడుతూ న్యూటన్ సైన్స్‌కు చేసిన విశేష కృషికి ఆధునిక సైన్స్‌కు పితామహుడుగా గౌరవిస్తుందన్నారు. అనంతరం వివిధ పోటీలలలో గెలుపొందినవారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల రసాయన శాస్త్ర విభాగం అధ్యపకురాలు దివ్య, రమ్య,విద్యార్థినిలు పాల్గొన్నారు.

జైత్రయాత్రకు టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలి

- టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడులు ఆధ్వర్యంలో నియోజకవర్గలో మంగళ వారం జరగనున్న జైత్రయాత్రను టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ సోమవారం పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోటబొమ్మాళి పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమై సంతబొమ్మాళి, తాళ్లవలస, చాకిపల్లి, టెక్కలి మీదుగా నందిగాం మండలంలో ఉన్న తెంబూరు వరకు నాలుగు మండలాలను కలుపుకొని ద్విచక్రవాహనం పై ర్యాలీగా వెళ్లటం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి టెక్కలి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కింజరాపు హరిప్రసాద్, వెలమల కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, ఎస్. రాంకుమార్, కోరాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదాల సొమ్మూ తినేసారు!

విశాలాంధ్ర-జలుమూరు : దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో ప్రసాదాలు సొమ్మునూ ఈవో ప్రభాకర్ తినేసారని ఆలయ ప్రధాన అర్చకుడు నాయుడి గారి రాజశేఖర్ ఆరోపించారు. ఇటీవల కార్తీకమాసం నెల రోజులపాటు ప్రసాద విక్రయాలు ఆలయంలో జరిగాయన్నారు. అయితే.. నాలుగు సోమవారాలకు సంబంధించిన రూ.90 వేలు ఆదాయం వచ్చిందని మాత్రమే ఈవో ప్రకటించడాన్ని తప్పుబట్టారు. మిగతా రోజుల ఆదాయం వెల్లడించకపోవడానికి కారణమేంటని ప్రశ్నించారు. ప్రసాదాల విక్రయం ద్వారా దాదాపు రూ.1.50 లక్షలు తన జేబులో ఈవో వేసుకు న్నారని వివరించారు. ఈనేపథ్యంలో డీసీ విచారణ చేయాలని నాయుడుగారి రాజశేఖర్ కోరారు.

శ్రీకాకుళం జిల్లా నడక సంఘాలకు పతకాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు పెద్దయెత్తున నిర్వహిస్తూ, ఆరోగ్య భారత్ ఆవిష్కరణలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నడక సంఘాలకు ఈనెల 23,24 తేదీల్లో విశాఖపట్నం లో జరిగిన అంతర్జాతీయ నడక సదస్సులో శ్రీకాకుళం జిల్లా కు ఒక ప్రత్యేక స్థానం లభించింది. శ్రీకాకుళం నగరానికి చెందిన స్టార్ వాకర్స్ క్లబ్ కు ఉత్తమ క్లబ్ అవార్డ్ దక్కిందని నడక సంఘాల నాయకులు జి.ఇందిరా ప్రసాద్, పి జి గుప్తా, కూన వెంకట రమణమూర్తిలు ఒక ప్రకటనలో తెలిపారు. దీనితో పాటు వాకార్స్ ఇంటర్నేషనల్ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా పిజి గుప్తాలు ఎంపిక అయ్యారు. ఓవరాల్ ఛాంపియన్‌గా ఎంపికైన స్టార్ వకర్స్ క్లబ్ ఆధ్యక్షులు ఎస్.జోగినాయుడును సోమవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వారి కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వాకర్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-మందస : మండలం కొండలోగాం గ్రామంలో గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ చైర్మన్, పలాస నియోజకవర్గ ఇంచార్జి గౌతు శిరీష సోమవారం 15 మంది క్రీడాకారులకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, క్లస్టర్ ఇంచార్జి తమిరి భాస్కరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగారాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, తెలుగు యువత అధ్యక్షుడు ముడుముంచి నవీన్ కుమార్, మాజీ జెడ్పీటీసీ సవర కుమారి, సవర లఖియా, సవర పాల్గుణరావు, సవర ప్రశాంత్, సవర మోహన్‌బాబు, సవర నరేష్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే 'దోల' జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట/పోలాకి: పోలాకి పట్టణంలో సోమవారం నియోజకవర్గ దివంగత మాజీ ఎమ్మెల్యే, డోల సీతారాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్, డోల జగన్, తన తండ్రి సీతారాములు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం డిసిసిబి చైర్మన్, కరిమి రాజేశ్వరరావు, పోలాకి ఎంపిపి ప్రతినిధి, ముద్దాడ బైరాగినాయుడు సీతారాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంతబొమ్మాళి పంచాయతీలో ఆడుదాం ఆంధ్రకు సిద్ధం చేస్తున్న గ్రౌండ్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంతబొమ్మాళి మేజర్ పంచాయతీలో స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు ఆధ్వర్యంలో మైదానాన్ని సిద్ధం స్తున్నారు. ఆడుదాం ఆంధ్ర ఆటలకు సంబంధించి సంతబొమ్మాళి తుఫాను రక్షిత భవనము వద్ద ఉన్న గ్రౌండ్ను లో, పొక్లైన్ తో చదును చేయించి ఆటలకు సిద్ధం చేస్తున్నామని సర్పంచ్ కళింగపట్నం లక్ష్మీ అప్పారావు తెలిపారు.

గౌతు పరామర్శ

విశాలాంధ్ర-మందస: మండలం చిన్న కేశపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మడియ దామోదర్ కుటుంబ సభ్యులను టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పరామర్శించి అతని మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు భావన దుర్యోధన, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు,నియోజకవర్గ యువజన అధ్యక్షులు ముడిమించి నవీన్, మాజీ సర్పంచ్ బొంగు దామోదర్, పంచాయతీ అధ్యక్షులు మాడీయ ధర్మ రావు,మల్లెన జనార్ధనలు పాల్గన్నారు

మృతుని కుటుంబానికి పోర్టు యాజమాన్యం పరిహారమందించాలి

వైకాపా నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి.. ఈ మండలం నౌపడ ఎంపీటీసీ లోపింటి రాములు సోదరుని కుమారుడు లోపింటి శేషురెడ్డి ఇటీవల మూలపేట పోర్టు వాహనాన్ని వెనకనుంచి ద్విచక్ర వాహనంతో ఢీకొని మృతి చెందారని, ఆ కుటుంబానికీ పోర్టు యాజమాన్యమే నైతిక బాధ్యత వహించి, నష్టపరహారం చెల్లించాలని వైకాపా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నౌపడ లో, మృతుని కుటుంబాన్ని వైకాపా నాయకులు పరామర్శించారు. ఈ సంద్భంగా కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, నౌపడ సర్పంచ్ పిలక రవికుమార్ రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్ లు మాట్లాడుతూ, రెండు రోజుల్లో ఆ కుటుంబానికీ న్యాయం చేయకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే వాహనాలను అడ్డుకుంటామని అన్నారు. ఈనెల 27న మూలపేట పోర్టు సందర్శనకు వస్తున్న వైవి సుబ్బారెడ్డిని కలిసి బాధిత కుటుంబానికి అన్ని రకాల న్యాయం చేసేందుకు సమస్యను వివరిస్తామని తెలియజేశారు. అలాగే రోడ్డుకు అడ్డంగా నిర్లక్ష్యంగా ఎక్కడపడితే అక్కడ నిలిపివేస్తు. పోర్టు వాహనాలు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయని విమర్శించారు. పరిమితికి మించి లోడుతో అతివేగంగా ప్రయాణించి మిగతా వాహనదారులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని వారు అన్నారు. ట్రాన్స్‌పోర్ట్, పోలీస్ అధికారులు వీరిపై దృష్టి సాధించి ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. వారితో పాటు నందిగాం మండలము యంపిపి నడుపురు శ్రీరామ్మూర్తి, వైకాపా నాయకులు ఉన్నారు.

స్మశాన వాటిక నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి

- ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం పార్లమెంట్‌లోని శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ పరిధిలో గల సీపన్నాయుడుపేట గ్రామంలో స్మశానవాటిక అభివృద్ధి కోసం శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడును గ్రామస్తులు సోమవారం ఎంపీ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. ఎన్నో దశాబ్దాల కాలంగా శ్రీకాకుళం నగర్ కార్పొరేషన్ పరిధిలోగల సీపన్నాయుడుపేట గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధి జరగలేదని ఎంపికి వారు తెలిపారు. గ్రామంలో సుమారు 600కు పైగా ఇల్లు ఉన్నాయని, 2000 మందికిపైగా జనాభా కలిగి ఉన్నామని ఎంపికి వివరించారు. ఊరికి స్మశానవాటిక ఉన్నప్పటికీ ఎవరైనా చనిపోతే వారి దహన సంస్కరణలు చేసేందుకు అక్కడ ఎటువంటి సౌకర్యాలు లేకపోవడం నేషనల్ హైవేపైనే దహన సంస్కరణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈసమస్యపై ప్రత్యేక దృష్టి సారించి మాఊరి స్మశానవాటిక అభివృద్ధి కొరకు సహాయ పడగలరని కోరారు. స్మశానవాటికకు స్లాబు, మంచినీటి బోరు, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కొరకు ఎంపీ ల్యాండ్స్ నుంచి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులంతా విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ఎంపీ రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ ఈ సమస్య పరిష్కారానికి త్వరలోనే తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

14 రోజుకు చేరిన అంగన్వాడీ కార్యకర్తల సమ్మె

విశాలాంధ్ర-పలాస : తమ కోర్కెలు పరిష్కారం కోసం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె సోమవారం కు14 వ రోజుకి చేరింది.కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసు వద్ద అంగన్వాడీలు తమ నిరసన శిబిరాన్ని కొనసాగిస్తున్నారు. తమ కోర్కెలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ పోరాటానికి మాజీ కమర్షియల్ టాక్స్ అధికారి, సామాజిక కార్యకర్త జుత్తు తాతారావు సంఘీభావం తెలిపారు.అంగన్వాడీలు కోరుతున్నది చట్టబద్ధమైన హక్కులని ఇవి తీర్చవలసిన భాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు.

పోరాటానికి ఆర్థిక మద్దతు... గత 14 రోజులుగా రోడ్డున పడ్డ అంగన్వాడీలు పోరాటాన్ని సాగిస్తున్నారని వారి పోరాటానికి జుత్తు తాతారావు ఐదు వేల రూపాయలు పోరాట నిధి అందించారు. వారి పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా యూటీయఫ్ జిల్లా నాయకులు, వజ్రపుకోత్తూరు మండల బాధ్యులు బల్ల చిట్టిబాబు కూడా సమ్మె శిబిరానికి వచ్చి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం పోరాట నిధి ప్రకటించి,సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో జ్యోతి, భవాని, సునీత, చామంతి, గన్నెమ్మ, నిర్మల, తులసి, సరస్వతి, నారాయణి, జయలక్ష్మి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి పాల్గొన్నారు.

రైస్‌మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు చేయాలి

జిల్లా గణంకారి డి. వెంకటరమణ

విశాలాంధ్ర -కోటబొమ్మాళి:ప్రభుత్వ నిబంధనలు మేరకు రైస్ మిల్లర్లు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా గణంకారి డి. వెంకటరమణ అన్నారు. సోమవారం స్థానిక ఒక రైస్ మిల్లులో ఆయన ధాన్యం నిల్వలను తనిఖీలు నిర్వహించారు. రైతులు వాహనాల్లో తెచ్చిన ధాన్యాన్ని శాంపిల్ తీసి యంత్ర పరికరాలు ద్వారా నాణ్యత తేమశాతం పరిశీలించి, బియ్యాన్ని కూడా పరిశీలించగా అధికంగా నూకలు మట్టితో కూడిన వ్యర్ధలు 30శాతం వరకు వచ్చాయి. అయితే అటు మిల్లరుకు ఇటు రైతుకు నష్టం కలగకుండా రెండు కేజీలు అదనంగా వసూళ్లు చేయవచ్చునని, అయితే ఇప్పటి పరిస్థితి ఇలా ఉందని, నాణ్యత కలిగిన ధాన్యం రైతు తీసుకువస్తే అది మాత్రం 80 కేజీలకు మించి ఇవ్వనక్కరలేదని ఆయన స్పష్టం. చేశారు. తెచ్చిన ధాన్యం క్యాలిటీని బట్టే రైతులు, మిల్లర్లు సమిష్టగా అటువంటి నిర్ణయాలు తీసుకోవాలని, రెండుకేజీలు అధనం ప్రభుత్వ నిబంధనం ఎంత మాత్రం కాదని, మిల్లర్లు కూడా రైతులకు ఎంత మాత్రం అన్యాయం జరగకుండా చూడాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. అయితే మిల్లర్లు యూనియన్ నేతలు అధికారులతో మాట్లాడుతూ తాము ఎఫ్‌సికి బియ్యం పంపించినప్పుడు 67శాతం దిగుబడితో కూడిన నాణ్యత ఇస్తున్నా మని, అందులో 15 శాతం బ్రోకెన్ రైస్‌కు మాత్రమే అనుమతి ఇస్తున్నారని, మేము రైతు వద్ద కొనుగోలు చేసిన ధాన్యంలో 30శాతం బ్రోకెన్ రైస్ ఉంటుందని అలాంటప్పుడు మేరు 67 శాతం నాణ్యత ఎఫ్‌సికి ఎలా ఇవ్వగలమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈయనతో పాటు జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాసరావు, సిఎస్‌టీటి కె. రాము, విఆర్వో కూర్మారావు తదితరులు ఉన్నారు.

రైస్‌మిల్లుతో గ్రామస్థులకు ఇబ్బందులు

- వీధి రోడ్డులో భారీ ధాన్యం లోడు వాహనాలు
- రైస్‌మిల్లునుంచి వచ్చిన దూళితో ప్రజలకు రోగాలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలోగల హడ్కోకాలనికి అనుకొని ఉన్న రైస్‌మిల్లుకు ఇరుకువీధిరోడ్డులో పెద్దపెద్ద వాహనాలు అధిక ధాన్యంలోడు ప్రతిరోజు వస్తుండడంలో ఎప్పుడు ఏ ప్రమాధం జరుగుతుందోనని హడ్కోకాలనిలో నివాస ముంటున్న ప్రజలతో పాటు జిల్లా పరిషత్ పాతశాల, బ్రాడ్లా పాతశాలలకు వెళ్ళేవిద్యార్థులు తీవ్ర భయాదోళనకు గురవుతున్నారు.ఈ రైస్ మిల్లుకు నిత్యం లారీలు, ట్రాక్టర్లు, వ్యాన్‌లు ద్వారా ధాన్యం లోదులు ఎక్కువగా రావడంతో అవి రైస్‌మిల్లులో దించటానికి నాలుగుఐదు గంటల సమయం పట్టడంతో వీదిలో వాహనాలు రాత్రి పగలు నిలిచి పోతున్నాయని దీంతో వీధిల్లో తిరుగుతున్న చిన్నారులకు, పెంపుడు కోళ్లకు, ఆవుదూడలకు ఎప్పుడు ఏప్రమాధం జరుగుతుందోనని కాలనీ వాసులు భయపడు తున్నారు. దీనికి తోడు రెండు పాతశాలలు ఇదే రోడ్డులో ఉండడంతో పాతశాలకు సైకిల్‌పై వచ్చే విద్యార్థులు ఈ వాహనాలకు తప్పించే టప్పుటు ఏ ప్రమాధం జరుగుతుందోనని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రైస్‌మిల్లు ఇళ్లకు దగ్గర ఉండటం వల్ల వీటి ద్వారా నిత్యం దుమ్మదూళి వచ్చి రోగాలు బారిన పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఈ రైస్‌మిల్లుకు వేరే మార్గం ద్వారా ధాన్యం లోడులు తీసుకురావాలని, రైస్‌మిల్లునుంచి వచ్చిన దూళిని ఇల్లువైపు రాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు. దీనిపై టెక్కలి సబ్ కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని కాలనీ వాసులు పేర్కొన్నారు.

బైక్ హరిదాసులు...!

- ఏమి చిత్రమో... ఏమి విచిత్రమో అంటున్న బామ్మలు... తాతయ్యలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : సంక్రాంతికి హరిదాసులు ఈ ఏడాది మోటారు సైకిళ్లపై కోటబొమ్మాళి మండలం చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు, వరహాలమ్మపేట, శ్రీపురం గ్రామాల్లో సంచరిస్తున్నారు. ఆ బైక్‌కే అక్షయపాత్ర, హ్యాండిల్‌పై అమర్చుకుని స్వామివారి హరినామ కీర్తనలను రికార్డు చేసుకుని, వీధి వీధినా తిరుగుతూ స్వయం పాకాలను స్వీకరించారు. తద్వారా ధనుర్మాస అనవాయతీని భక్తులు చాటుకుంటున్నారు. అయితే, ఇంత వరకు బాగానే ఉంది. సంక్రాంతి రోజుల్లో హరిదాసులు గ్రామాల్లో సంచరిస్తున్నాప్పుడు తుంబుర మీటుతూ... మరో చేతితో చిరుతలను సవ్వడి చేస్తూ హరినామ సంకీర్తనలు చేస్తూ, మరో పక్క కాలి గజ్జెలను మోగిస్తూ హరిదాసు వస్తున్నాడనే విధంగా సందడి జరిగేది. కాలక్రమంలో నేటి ఎలాక్ట్రానిక్ యుగంలో హరిదాసులు కూడా గ్రామాల్లో తిరగలేకో.... కారణాలు ఏమన్నది తెలియదు గాని బైక్‌పై తిరుగుతుండటంతో గ్రామాల్లో ఉండే పెద్దలు ఏమి చిత్రమో... మరి చిత్రమో భమత్కరిస్తున్నారు. హరిదాసు నోటితో పాడటం లేదు గాని ఆయన బైక్‌కు ఉన్న మైక్ అయన పాడినట్లే పాడుతుంది. తుంబుర అయన మీటడం లేదుగాని ఆయన మీటినట్లుగానే ఈ రికార్డులో వినిపిస్తుంది. ఇలా నూతన పోకడలతో హరివాసులు గ్రామాల్లో తిరుగుతుండటం ఇది కాస్త కొత్తగా ఉండి ఆసక్తిగా పిల్లలు హరిదాసు వంక చూస్తున్నారు. కాలక్రమంలో ఈ నూతన పోకడల ఒరవడిలో మరెన్ని చిత్రాలు మున్ముందు వేచి చూడవలసిందే మరి..!

తూర్పు కాపు సమ్మేళనంలో కళాతో సిరిపురం

విశాలాంధ్ర-కొత్తూరు : పార్టీలు వేరైనా లేదా భావాలు ఒకటి కాకపోయినా ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయుకులను ఒక్క దగ్గరికి చేర్చేందుకు ఇలాంటి సామాజిక సమ్మేళనాలు ఎంతగానో ఉపయోగ పడతాయి. రెండు రోజులక్రితం ఎచ్చెర్లలో జరిగిన తూర్పు కాపు సమ్మేళనం కూడా వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులను ఒక్క దగ్గరికీ చర్చింది ఇది.ఎన్నికల సమయం ప్రస్తుత రాజకీయాలపై ఒకరితో ఒకరు చేర్చుంచుకొనే దృశ్యాలు కనిపించాయి. ముఖ్యంగా కాపు సామాజిక వర్గంవారు రాబోయే ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎక్కువ అవకాశం ఉన్న పాతపట్నం, ఎచ్చెర్ల నియోజకవర్గాల నుండి నాయకులు ఈ తూర్పు కాపు సమ్మేళనం, వన సమారాధన కార్యక్రమంలో అధికంగా పాల్గొనడం ఎక్కువుగా కనిపించింది.

ఎంపీను కలిసిన తెదేపా నాయకులు

విశాలాంధ్ర -సంతబొమ్మాలి... పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడును, సంతబొమ్మాలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 26న జరగబోవు బైక్ ర్యాలీ విషయంపై చర్చించారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు కలిసిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు సవ్వాన ప్రసాద్, చిన్ను రవి తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

మండల పూజలో పాల్గొన్న ఎంపీ కింజరాపు

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో వున్న సిద్ధాశ్రమంలో సోమవారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వాముల మండల పూజలో శ్రీకాకుళం ఎంపి, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి, కోటబొమ్మాళి పిఏసియస్ అధ్యక్షులు, కింజరాపు హరివరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి, తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్న ప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బెవర రాము, తంగుడు జోగారావు, యు.లింగరాజు, బోయిన ఆనందరావు, పూణ్ణ రాజశ్రీ, పుచ్చుల కల్పన, రామలక్ష్మి, చలపాక మల్లేశ్వరరావు, ఝాన్సీ పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం మొద్దునిద్ర

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: అంగన్వాడీ వర్కర్లు చాల్లా రోజులుగా తమ డిమాండ్లును పరిష్కరించి ప్రభుత్వ అదుకోవాలని నిరసన కార్యక్రమాలు చేపడుతున్న ప్రభుత్వ వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇది మంచి పద్ధతి కాదని అంగన్వాడీ సంఘం నాయకురాలు దుంపల సుదర్శన అన్నారు. కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సిఐటియు ఆద్వర్యంలో సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని, రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు, వేతనంలో సంఘం పించన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్‌కు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భీమా అమలు చేయాలని తదితర డిమాండ్‌లును ప్రభుత్వం చెల్లించాలని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, గొండు నీలన్న, అంగన్వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కోళ్ల అప్పన్న వర్ధంతి

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కి.శే. కోళ్ల అప్పన్న వర్ధంతి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు,చాపర గణపతి రావు,మామిడి రాము,కోళ్ల లవకుమార్, ఇప్పిలి జగదీష్,మెండ దమయంతి, బెహర కాళీ కృష్ణవేణి, పోలాకి షణ్ముఖరావు, బసవల అప్పలస్వామి, పేరా మురళి, జీరు వెంకటరెడ్డి, బుడంకాయల అభిలాష్, లైసెట్టి దుర్గారావు, దల్లి ప్రసాద్ రెడ్డి, తోట రాజశేఖర్, ప్రఫుల్ల పరిడ, ధవల శ్రీను, గణేష్ ప్రధన్, గండి చంద్ర రావు, నెయ్యాల జీవన్, పినిమింటి ఎర్రయ్య, ఎర్రబ్బాయి, పొట్నూరు చిరంజీవి, దుబ్బ ఆంజనేయులు, కొనారి శ్రీను,మరియు టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాజపేయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పలాస : మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 99వ జయంతి సందర్భంగా సోమవారం బీజేపీ నాయకులు కాశీబుగ్గ సంత మైదానంలోగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు, పలాస నియోజకవర్గం కన్వీనర్ శ్రీ రామానంద స్వామి మాట్లాడుతూ రాజకీయ కోవిధుడు,బహుముఖ ప్రజ్ఞాశాలి, రాజనీతిజ్ఞుడు, గొప్ప కవి, అత్యుత్తమ ప్రదానులలో ఒకరైన అటల్ బిహారీ వాజపేయి భారత రత్న అవార్డు గ్రహీత 25 డిసెంబర్ 1924లో జన్మించి 16 ఆగష్టు 2018లో మృతిచెందారన్నారు. దేశం కోసం ప్రజలు కోసం పరితపించేవారని, ఐదేళ్ళు పదవీ కాలం పూర్తి చేసుకొన్న మొదటి కాంగ్రేసేతర ప్రదాని, మహావక్త,ఏ విషయంలోనైనా అనర్గళంగా మాట్లాడగలగడం ఆయన ప్రత్యేకతని అన్నారు. దేశం అభివృద్ధికి బాటలు పరచి ప్రపంచానికి భారతదేశ శక్తిని తెలియజేసిన గొప్ప వ్యక్తి అటల్ బిహారీ వాజపేయి ప్రదానమంత్రిగా ఆయన దేశం కోసం చేసిన సేవలు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మోహన్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొర్రాయి బాలకృష్ణ, గొంటు ధన రాజు, పట్టణ ప్రదాన కార్యదర్శి హనుమంతు రామారావు, పట్టణ కార్యదర్శిలు బొండా శ్రీనివాసరావు, బూర్జపేట హరిక్రిష్ణ, జామి మధుకేశ్వర రావు సి హెచ్ కాళీ ప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు పరామర్శ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : భర్త వియోగంతో బాధపడుతున్న మాజీ కౌన్సిలర్ మేరుగు రాజేశ్వరిని సోమవారం జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ పరామర్శించరు. రాజేశ్వరి భర్త వెంకటరావు (58) అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఆమెతో పాటు మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, పట్టణ జే.సి.ఎస్ కన్వీనర్ సాలిన డిల్లీరావులు ఉన్నారు. మానసికంగా ధైర్యంగా ఉండాలని తాము అండగా ఉంటామని ఓదార్చారు.

ఏఎంసి ఛైర్మన్ ప్రతినిధిని సన్మానించిన తోటాడ సర్పంచ్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... ఈ మండలం ఆకాశలఖవరం ఎంపీటీసీ,

కోటబొమ్మాలి ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి సుగ్గురామిరెడ్డిని తోటాడ సర్పంచ్ ఎర్నాగుల సునీత రామరాజు సోమవారం ఘనంగా సన్మానించారు. అలాగే సంతబొమ్మాళి మండలం నూతన వైకాపా పార్టీ అధ్యక్షుడు జీరు బాబూరావు ను ఘనంగా సన్మానించారు. ఏఎంసీ మార్కెట్ కమిటీ ప్రతినిధి మర్యాదపూర్వకంగా తోటాడ సర్పంచ్ ను వైకాపా నాయకులను సోమవారం కలిశారు. వీరితోపాటు సంతబొమ్మాలి మండలం వైకాపా పార్టీ అధ్యక్షుడు జీరు బాబురావుతో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను అడ్డుకున్న అంగన్వాడీలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : సోమవారం పట్టణం గుండా వెళ్తున్న జెడ్పీ ఛెయిర్‌పర్సన్ పిరియా విజయ వాహనాన్ని పట్టణంలో పాత బస్టాండ్ కూడలి వద్ద నిరసన శిబిరంలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఆందుకు ఆమె స్పందించి ప్రభుత్వ పెద్దల దృష్టికి విషయాన్ని తీసుకెళ్ళి సహకరిస్తామని చెప్పారు.

ప్రేమతత్వంతో మెలగాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రపంచానికి ప్రేమ,మానవత్వం నేర్పిన కరుణామయుడు ఏసుక్రీస్తని జిల్లా పరిషత్ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోమవారం పట్టణంలో ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో అధ్యక్షులు ప్రత్తి విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కటింగ్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛెయిర్‌పర్సన్ మాట్లాడుతు తోటి వారిని గౌరవించడం వారి పట్ల దయ కల్గి ఉండటం ద్వారా పరస్పర సహకారం అందుతుందని, సాటి వారి కోసం ఏసుక్రీస్తు చేసిన త్యాగాలు స్మరించుకుంటూ అతని అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఛైర్మన్ ప్రత్తి అన్వేష్, వి.ఎన్.ఎం. ఫౌండేషన్ ఛైర్మన్ వజ్రపు వెంకటేష్, మున్సిపల్ జే.సి.ఎస్ అధ్యక్షులు సాలిన డిల్లిరావు, ఎమ్డీ నఫి, నీలాపు డిల్లి, 23వ వార్డు కౌన్సిలర్ ప్రదీప్ తదితరులు జెడ్పీ ఛెయిర్‌పర్సన్‌తో పాటు పాల్గొన్నారు. ఏ.ఎస్.పేట, పట్టణంలో ఇతర చర్చిల్లో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు.

వాడవాడలా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : క్రైస్తవ మతస్తుల పవిత్ర పండుగైన క్రిస్మస్ వేడుకలను సోమవారం మండలంలో గల క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్దలతో ప్రార్దనలు ప్రపంచ శాంతి కోసం చేస్తూ వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి కోసం ఏసుక్రీస్తుకు ప్రత్యేక ప్రార్దనలు చేస్తూ వచ్చే 2023 సంవత్సరంలో దేశం సుఖసంతోషాలతో, ఆరోగ్యాలతో ఉండాలని స్తుతించారు. ఈ క్రిస్మస్ వేడుకలు స్దానిక మిస్ పాస్కెల్ మెమోరియల్ బాపిస్ట్ చర్చ్‌లో చర్చి వ్యవస్దాపకులు జాన్ ఎడ్వర్డు ఆద్వర్యంలో జరుగగా కొత్తపేట, కురుడు, కొత్తపల్లి, తర్లిపేట, దంత, ప్రకాష్‌నగర్ కొలనీ, నిమ్మాడ తదితర చోట్ల క్రైస్తవ సోదరులు చర్చ్‌లలో ప్రార్దనలు నిర్వహించారు. అలాగే స్థానిక చర్చిలో సర్పంచ్ కాళ్ళ సంజీవరావు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ సోదరులు, పంచాయతీ నాయకులు ఇర్రి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేట : క్రిస్మస్ వేడుకలు సందర్భంగా

మండలంలోని చొర్లంగి పంచాయితీ కొత్త బాలేరు గ్రామంలో తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. గిరిజనలకు దుస్తులు పంపిణీ చేశారు.గ్రామస్తులంతా ఐక్యమత్యంతో మెలిగి అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి కిలారి త్రినాధులు, కిలారి వెంకటరమణ, బుక్క చంద్రరరావు, సత్యన్నారాయణ, విశ్వేశ్వరరావు,గెదేల శ్రీనావాసరావు, సతివాస శ్రీనావాసరావు, గ్రామస్థులు గంగారావు, బాపన్న, త్రినాధరావు, హ్యాపికుమార్, లింగయ్య, వెంకయ్య, సులామో తదితరులు పాల్గొన్నారు,

కవిటి : మండల కేంద్రమైన కవిటి చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే

క్రైస్తవ సోదరులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పర్వదిన సందర్భంగా చర్చలను నిర్వాహకులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాలతో అలంకరించారు.ఈ సందర్భంగా కవిటి గ్రామంలోని చర్చిలో స్థానిక సర్పంచ్ సర్పంచ్ పూడి లక్ష్మణరావు పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. క్రిస్మస్ పర్వదినాన చుట్టుపక్కల గ్రామాల నుండి క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో చర్చికి వచ్చి ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో సల్ల సరాయణ, నూకరాజు, బి.శివ,క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

హిరమడలం : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా

మండలంలోని మహాలక్ష్మి పురం గ్రామం, ఫింద్రు వాడ కోలని,, హిర మండలం మార్కెట్ వీధిల లోని చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో, పాతపట్నం నియోజకవర్గ నాయకులు, విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. జీసస్ జన్మదినం సందర్భంగా మతపెద్దలు చేసిన ప్రార్ధన కార్యక్రమంఅనంతరం సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు అందరికీ ప్రేమ సౌభాగ్యం కలగాలని అందరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ప్రభువును కోరామన్నారు. ఇతనితోపాటు పి.సూర్యనారాయణ, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : మండల కేంద్రం కొత్తూరులోగల క్రిస్మస్ చర్చిలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మెన్ మామిడి శ్రీకాంత్ ముఖ్య అహ్వానితులుగా పాల్గొన్న ఈ వేడుకల్లో ఆయన కేక్ కట్ చేశారు. క్రీస్తు జనులకు. శుభాకాక్షలు తెలిపారు. శాంతి, సౌభ్రాతృత్వం సమాజంలో వెల్లివిరయాలి. సోదర భావంతో అందరూ మెలగాలని యేసు ప్రభు ప్రబోధించారు. అల్లుకల్లోలంతో ఉన్న నేటి సమాజంలో యేసు ప్రభోధాలు అనుచరణీయం అని మామిడి శ్రీకాంత్ అన్నారు. ఈసందర్భగా వైసీపీ నాయకులు ఏ.ఏం.సి మాజీ ఛైర్మెన్. గోగుల మాధవి వరప్రసాద్‌నాయుడుతో కలిసి పేదలకు దుప్పట్లను శ్రీకాంత్ పంచి పెట్టారు కాగా అంతక ముందు క్రిస్మస్. వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన మామిడి శ్రీకాంత్‌కు జిల్లా గ్రంథాలయ మాజీ. ఛైర్మెన్ తోట నందకుమార్, తోట కిరణ్‌కుమార్ సోదరులు శాలువా కప్పి అహ్వానం పలికారు.

నరసన్నపేట : పట్టణంలో హడ్కో కాలనీలో వున్న మన్నా

చర్చ్‌లో సోమవారం క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా చర్చ్ ఫాదర్, కింజరాపు రామారావు ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ ఎమ్మెల్యే, రమణమూర్తి కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు ప్రపంచంలోని మానవాళికి రక్షకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, భైరి భాస్కరావు, గొద్దు చిట్టిబాబు, సదాశివుని రాంబాబు, రోణంకి కృష్ణంనాయుడు, పీస కృష్ణ, దంత త్రినాధరావు, వారణాశి రమేష్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

జలుమూరు...మండలంలో సోమవారం సందడిగా క్రిస్మస్ సంబరాలు జరిగాయి. ఇందులో భాగంగా సీతారాంపురం గ్రామంలోని ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ టి.రవిబాబు ఆధ్వర్యంలో చల్ల కోటేశ్వరరావు సహకారంతో నిర్వహించిన క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం కేకు కట్ చేశారు. నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు.

టెక్కలి : సమాజం కోసం రక్తం చిందించిన గొప్ప మహనీయుడు యేసుక్రీస్తని, ఆయన ప్రపంచంలో తొలి తరం సామాజిక ఉద్యమకారుడని శ్రీకాకుళం జిల్లా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. టెక్కలి లివింగ్ స్టోన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రోమ్ చక్రవర్తుల ఆగడాలపై పోరాడేందుకు శాంతియుతంగా ప్రేమను పంచుతూ, కరుణను చూపుతూ తిరుగుబాటు చేసిన మహనీయుడు ,ప్రజల కోసం రక్తం చిందించిన గొప్ప వ్యక్తి కనుకనే ఆయనకు చరిత్రలో స్థానం లభించిందని ఆయన అన్నారు. క్రైస్తవ జీవన విధానం ప్రపంచంలో పెద్ద మతంగా అవతరించిందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. గిరిజన విముక్తి కోసం పోరాడి త్యాగం చేసిన చేసిన అల్లా పేరున ముస్లిం జీవన విధానం ఏర్పడగా,స్వాతంత్ర ఉద్యమం కోసం శాంతియుత పోరాటం చేసిన గాంధీ మహాత్ముడు, అష్టాంగ విధానాన్ని ప్రబోధిస్తూ అహింస, సత్యమార్గం విధానాలగా అవలంబించిన గౌతమ బుద్ధుడు చరిత్రలో ప్రముఖులు అయ్యారని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో మెజారిటీ మతమైన హిందూమతం అన్ని ధర్మాల్నీ గౌరవించే గొప్పతత్వాన్ని కలిగి ఉన్నందున అందుకు అనుగుణంగా భారత రాజ్యాంగం లౌకిక విధానాన్ని పాటించే విశిష్ట రాజ్యాంగంగా నాటి పెద్దలు అంబేద్కర్ నేతృత్వంలో తయారుచేశారని ఆయన వివరించారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. దేశంలో మతం ,కులం ,ప్రాంతీయ తత్వంతో విద్వేషాలు జరగకూడదని, భారతీయులంతా ఒక్కటిగా ఉండాలనే సిద్ధాంతంతో కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ జొడో పాదయాత్ర చేశారని ఆయన పేర్కొన్నారు . దేశంలో క్రైస్తవ సోదరులతో సహా మైనారిటీల హక్కుల రక్షణ భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ అన్ని వర్గాల సౌభాగ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పరమేశ్వరరావు అన్నారు. లివింగ్ స్టోన్ చర్చ్ అధినేత కణితి అబ్రహం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కోత మధుసూదన రావు,కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, టెక్కలి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ దువ్వాడ వాణి, డాక్టర్ కిల్లి రామమోహనరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

నరసన్నపేట: యేసుక్రీస్తు..లోక రక్షకుడని, అందరికీ ప్రభువని జెసిఎస్‌పిఎం డైరెక్టర్, ఎం.ఎం.మార్క్ అన్నారు. మండలంలో మడపాం పంచాయితీ బుచ్చిపేట గ్రామంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలకు హాజరైన 300మంది విశ్వాసులనుద్దేశించి డైరెక్టర్, మార్క్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమను, కరుణను పంచడానికి భూలోకానికి

వచ్చారని, ఆయన త్యాగం ఎనలేనిదని, మహోన్నతమైనదని తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి, పేదవారికి వస్త్రాలు, కేక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్, కృపానందం, ఇస్సాకు, యోసేపు, దేవిడ్సన్, జేమ్స్, దినేష్, జాకోబు, ప్రేమ్‌కుమార్, స్టెఫన్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో పెద్దపేట వీధిలో వున్న రవీంద్రభారతి పాఠశాలలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ధర్మాన వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో క్రిస్మస్ కేక్‌ను వాసుదేవరావు కట్ చేసి, విద్యార్థులకు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జీసస్ జననము, క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు.

ఈ సంధర్భంగా పిల్లలు క్రిస్మస్ తాత వేషాధారణతో దర్శనమిచ్చారు. అలాగే నాటకం, నృత్యం, పాటలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్ధులు పాల్గొన్నారు.

కొత్తూరు.. మండలం గొట్టే పల్లె పంచాయితీ ఉల్లిగూడ గిరిజన గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పాల్గొన్నారు గిరిజనులతో గడిపారు క్రిస్ భోదనలు అనుసరణీయం అని ఎమ్మెల్యే. శాంతి అన్నారు ఈ సందర్భం గా పేద గిరిజన మహిళలు కు చీరలు ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పియే.సి.ఎస్ ఛైర్మెన్ చింతాడ సూర్యనారాయణ, వైసీపీ నాయుకులు గండి వలస ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు

గత 14 రోజులగా నిరవధిక సమ్మెలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు ,సహాయకులు తాము రిలే దీక్షలు చేస్తున్న టెంట్ లోనే సోమవారం క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు .కేక్.కట్ చేసి

ఒకరికి ఒకరు మిఠాయిలు తిని పించికున్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్, హేమలత, లక్ష్మి,దన లక్ష్మి, మధుబాల, సుదిష్న తదితరులు పాల్గొన్నారు.